కలెక్టర్‌కు కొల్లాపూర్ మామిడిని అందిస్తున్న రైతులు

ఆధునిక పద్ధతులతో..

అధిక లాభాలు

- జిల్లాలో 33వేల 523 ఎకరాల్లో మామిడి తోటల సాగు
- నాగర్‌కర్నూల్ కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 21 ప్రభాతవార్త: జిల్లాలోని మామిడి రైతులు ఆధునిక పద్ధతులతో మామిడి పండ్లను ఎగుమతులు చేసి మంచి సాగుపద్ధతులు పాటించి మరింత దిగుబడితో పాటు నాణ్యమైన పండ్ల ఉత్పత్తులతో మామిడి రైతులు అధిక లాభాలు పొందాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మామిడి సాగులో యాజమాన్య పద్ధతులతో మామిడి ఎగుమతులు అధిక లాభాలపై జిల్లా రైతులకు ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రైతులనుద్దేశించి మాట్లాడారు. నాగర్‌కర్నూల్ ప్రాంతం అన్ని పంటల సాగుకు అనుకూలమని, రైతులు ఉద్యాన, మామిడి పంటలు సాగు చేస్తూ ఆర్థికంగా ఎదగాలన్నారు. కొల్లాపూర్ మామిడికి ప్రపంచ దేశాల్లోనే మంచి గుర్తింపు ఉంటుందని, అందుకు అనుగుణంగా రైతులు నూతన వ్యవసాయ పద్ధతుల ద్వారా మార్కెట్‌కు అనుగుణంగా ఉత్పత్తులు చేసి అధిక లాభాలు గడించాలన్నారు. ప్రభుత్వం ఉద్యానవన పంటల సాగుకై అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇప్పటికే జిల్లాలో 14419 మంది రైతులు 33వేల 523 ఎకరాల విస్తీర్ణంలో మామిడి తోటలు సాగు చేస్తున్నారన్నారు. జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైతుల నుంచి మామిడి కాయలు కొనుగోలు చేసి వివిధ దేశాలకు ఎగుమతులు చేస్తూ లాభదాయకమైన మార్కెట్లను నిర్వహిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. కొల్లాపూర్ పరిసరాల్లో పండుతున్న మామిడి కాయలు మంచి రుచికరంగా విదేశాలకు ఎగుమతి చేసే విధంగా ఉన్నాయని, అందుకు రైతులు అధునాతన మార్కెట్ పద్ధతుల

- మిగతా4లో..

కోస్గి ఇంజినీరింగ్ కాలేజీకి ఏఐసిటిఈ అనుమతి

వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 21 ప్రభాతవార్త : కోస్గిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీని నెలకొల్పేందుకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) అనుమతి ఇచ్చింది. దీంతో 2024,25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు చేపట్టేందుకు అవకాశం లభించింది. కోస్గిలో పాలిటెక్నిక్ కాలేజీని ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీగా మార్చేందుకు ఆదివారం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశానికి ఏఐసీటీఈ సభ్య కార్యదర్శి రాజీవ్‌కుమార్ ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అప్రూవల్ (ఈఓఏ)ను జారీ చేశారు. సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డాటా సైన్స్) కోర్సుల్లో ఒక్కో కోర్సులో 60 చొప్పున 360 సీట్లకు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఆయా సీట్లలో ప్రవేశాలు కల్పించొచ్చని సూచించారు. ఇంజినీరింగ్ కళాశాలకు అనుమతులు రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాలమూరు బిడ్డ సీఎంగా ఉండడంతో సాధ్యమైందని, యువకులు మేధావులు సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

సహకారంలో గోల్‌మాల్

జడ్చర్ల నాలుగు లక్షలు స్వాహా ..?

జడ్చర్ల,మే 21 ప్రభాతవార్త : జడ్చర్ల సహకార సంఘంలో నిధులు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జడ్చర్ల వ్యవసాయ సహకార పరపతి సంఘం అక్రమాలకు అవినీతికి నిలయంగా మారింది. పరపతి సంఘాన్ని కాపాడాల్సిన సిఈఓతో పాటు మరో ఇద్దరితో కలిసి ఈ అవినీతికి పాల్పడినట్లు స్పష్టమవుతుంది. యూరియా కుంభకోణం, గోనెసంచుల కుంభకోణం, కందుల కుంభకోణం, అలాగే తూకాల్లో సంచుల కుంభకోణంలో రెండు నుంచి మూడు రూపాయల వరకు వసూలు చేసినట్లు లక్షల అవినీతి జరిగినట్లు స్వయంగా డైరెక్టర్ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సుమారు రూ. 4 లక్షల అవినీతికి పాల్పడినట్లు తెలుస్తుంది. తెర వెనుక రాజకీయ నాయకులు అండదండలు ఉండడంతో గత ఐదు సంవత్సరాలుగా ఈ తతంగం నడుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. యూరియా స్టాక్ మిగిలినట్లు చూయించి వర్షాకాలంలో తడిసిందని తప్పుడు రికార్డులు సృష్టించారు. అలాగే సివిల్ సప్లై నుంచి అందించిన గోనె సంచులు కూడా బ్లాక్ మార్కెట్‌కు తరలించి స్వాహా చేశారు. కందులు కొనుగోలు చేసి రికార్డు ప్రకారం తక్కువ ఉండడంతో నష్టాన్ని సొసైటీ భరించింది. ప్రస్తుత పిఏసిఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్ అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నారు. జిల్లాలోని ఆదర్శ మోడల్ సొసైటీగా తీర్చిదిద్దేందుకు నూతన గోదాం కూడా నిర్మించారు. జిల్లాలో దాదాపు చాలా సొసైటీ నష్టాల్లో ఉన్న జడ్చర్ల మాత్రం లాభాల్లో ముందుకెళ్తుంది. ఈ వ్యవహారంపై గత నాలుగు సంవత్సరాల క్రితమే జాయింట్ కలెక్టర్, డిసిఓ ఉన్నతాధికారులకు డైరెక్టర్ ఫిర్యాదు చేయడంతో, సస్పెండ్ చేయాలని ఆర్డర్ కూడా ఉన్నతాధికారులు జారీ చేసినట్లు తెలిసింది. అప్పటి మాజీ మంత్రి జోక్యం చేసుకుని సస్పెండ్ నుండి తొలగించినట్లు సమాచారం. ఏండ్ల కొద్ది ఒకే స్థానంలో సీఈఓ పని చేయడంతో రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు అండదండలు పుష్కలంగా ఉండడంతో అవకతవకలు జరిగేందుకు అవకాశం ఏర్పడిందని ప్రజలు కూడా ఆరోపిస్తున్నారు. రైతు పేర్లపై రుణాలు ఎంతమందికి ఇచ్చారు. రికవరీ ఎంత మంది నుంచి జరిగింది అనే విషయాలను పూర్తిస్థాయిలో విచారణ చేస్తే మరింత అవినీతి బయటపడుతుందని రైతులు ఆరోపిస్తున్నారు.

మహనీయుడు రాజీవ్ గాంధీ

- జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించిన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్‌చార్జి సరిత తిరుపతయ్య

గద్వాల ప్రతినిధి, మే 21 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య , మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ దేశానికి దిశ నిర్దేశం చూపిన మార్గదర్శకుడని, ఆధునిక భారతదేశానికి పునాదులు వేసి, అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి అఖరి క్షణం వరకు దేశం కోసమే బ్రతికిన మహనీయుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మదుసూదన్ బాబు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మహ్మద్ ఇసాక్, అమరవాయి కృష్ణారెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి, మహేష్, జనార్ధన్ , నాగ శంకర్ , స్వామి నాయుడు, పాతపాలెం ఆనంద్ గౌడ్, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, డి.ఆర్ శ్రీధర్,గువ్వల గోపాల్ , ఉప్పేరు సుబాస్, బ్రహ్మానంద రెడ్డి, కరాటే సత్యం, కీఫాయిత్, మద్యం రామకృష్ణ, పాష, రాము యాదవ్, కమ్మరి రాఘు, మేస్త్రి కృష్ణ, నాగరాజు, గంజి రాము తదితరులు ఉన్నారు.

రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పి చైర్మన్ సరిత, నాయకులు

రాజీవ్‌గాంధీకి మంత్రి జూపల్లి నివాళి

భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి వర్ధంతి సందర్భంగా మంగళవారం గాంధీ భవన్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలతో రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశాన్ని టెక్నాలజీ దిశగా రూపురేఖలు మార్చారని కొనియాడారు.

- కొల్లాపూర్, మే21 ప్రభాతవార్త

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు సందర్శించాలి
- కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి
- వరిధాన్యం కొనుగోళ్లపై సమీక్షించిన స్పెషల్ ఆఫీసర్ శృతిఓజా
- మహబూబ్‌నగర్ జిల్లాలో 191 కొనుగోలు కేంద్రాలు
- 19052 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ. 33.45 కోట్ల చెల్లించాం..
- మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్ వెల్లడి

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మహబూబ్‌నగర్ బ్యూరో,మే 21 ప్రభాతవార్త : జిల్లాలో యాసంగి 2023,24 వరిధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ శృతి ఓజా అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జి. రవినాయక్‌తో కలిసి రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులతో వరిధాన్యం కొనుగోళ్లపై స్పెషల్ ఆఫీసర్ శృతిఓజా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వరిధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో

ధాన్యం కొనుగోళ్లపై సమీక్షిస్తున్న స్పెషల్ ఆఫీసర్ శృతిఓజా, చిత్రంలో కలెక్టర్ రవినాయక్

వసతులు, ఇంకా కొనుగోలు కేంద్రాల్లో ఎంత ధాన్యం ఉంది. ఇంకా ఎంత రావాల్సి ఉంది, ఎన్ని కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తయ్యాయి, మిల్లుల వద్ద ధాన్యం అన్‌లోడ్ చేసుకునేందుకు ఎంత సమయం తీసుకుంటున్నారు. 100 శాతం ఎప్పటివరకు పూర్తి చేస్తారని, రైతులకు సకాలంలో డబ్బులు అందుతున్నాయా, ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ శృతిఓజా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు సందర్శించి క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని, రైతులు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తూ ధాన్యం అమ్మిన రైతులకు సత్వరమే డబ్బులు అందేలా చూడాలని అన్నారు. వర్షం కారణంగా ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ నెలాఖరులోగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు.కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ జిల్లాలో 191 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు, ఇంకా ధాన్యం రాకను మండలంలో బట్టి ఐకెపి ద్వారా 12, పిఏసిఎస్ ద్వారా, 11 వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 3534 రైతుల నుండి 19052 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 33.45 కోట్ల చెల్లింపులు చేసినట్లు తెలిపారు. తొలుత మిడ్జిల్ మండలం రాణిపేట, మున్ననూరు గ్రామాలలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోళ్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డిఆర్‌డిఓ నర్సింహులు, పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ప్రవీణ్, డిసిఓ పద్మ తదితరులు ఉన్నారు.

ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ

పరీక్షలకు పకడ్బంది ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 21, ప్రభాతవార్త: ఈ నెల 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ తన చాంబర్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షపై సంబంధిత విభాగాలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్షలు రెండు సెషన్లలో నిర్వహించుతారని, ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు కొనసాగుతాయన్నారు. ప్రశ్నా పత్రాలను ఆయా రూట్‌ల వారిగా పోలీసు బందోబస్తు మధ్య తీసుకెళ్లాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, తగిన పోలీస్ బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షలు నిర్వహించే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో 6548 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, మొదటి సంవత్సరం 4037 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 2511 ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రాస్తున్నారని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంట్ అధికారిని నియమించడం జరిగిందని, ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలని ఇంటర్మీడియట్ విద్యాధికారిని న ఆదేశించారు. సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, అధికారులు ఉన్నారు.

బీసీ కులగణన చేపట్టాలి

- లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే
- బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు

సమావేశంలో మాట్లాడుతున్న సూర్యారావు

మహబూబ్‌నగర్ బ్యూరో,మే 21 ప్రభాతవార్త : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం కులగణన జరిపిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బిసి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని కామారెడ్డి సభలో బిసి డిక్లరేషన్ ప్రకటించి నేడు కులగణన ఊసే ఎత్తకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని చూడడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీ దేశ వ్యాప్తంగా ఉన్న బిసిలకు సామాజిక న్యాయాన్ని చేస్తామని ప్రకటించి కర్ణాటక ముఖ్యమంత్రి బిసిల ముద్దుబిడ్డ సిద్ధరామయ్యతో తెలంగాణ గడ్డమీద ప్రకటన చేయించి బిసిల ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కులగణన ఊసే ఎత్తకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పద్ధతిని అవలంబిస్తూ బిసిలకు అన్యాయం చేయాలని భావిస్తే ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సంగెం సూర్యారావు అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ దృష్టిలో సామాజిక న్యాయం అంటే ఇతర పార్టీల నుంచి వచ్చిన రెడ్లకు పదవులు కాంట్రాక్టులు ఇవ్వడమే సామాజిక న్యాయమా అని ప్రశ్నిస్తూ జితెందర్‌రెడ్డి పార్టీ మారి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కూడా లేకుండానే క్యాబినెట్ హోదా కల్పించడం చిన్నారెడ్డి ప్రత్యక్ష ఎన్నికల్లో నేను పోటీ చేయలేనని చేతులెత్తేసిన ఆయనకు పదవి ఇచ్చి గౌరవించడం, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీనియర్ బిసి నాయకులు కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే వారికి కనీస మర్యాద కూడా ఇవ్వకపోవడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించాడు. కార్యక్రమంలో బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడాల శ్రీనివాస్‌సాగర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఆరెకటిక సంఘం జిల్లా నాయకుడు శ్రీనివాస్, బిసి సమాజ్ కో కన్వీనర్ సవారిసత్యం, బిసి సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ శేఖర్, బిసి సమాజ్ నాయకులు జంగం విశ్వనాథ్, మనోహర్‌గౌడ్ పాల్గొన్నారు.

దేశంకోసం ప్రాణాలర్పించిన ధీశాలి రాజీవ్‌గాంధీ

- ఎన్నో సంస్కరణలకు ఆద్యుడు
- 18 ఏళ్లకే ఓటుహక్కు కల్పించి యువతకు భాగస్వామ్యం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 21 ప్రభాతవార్త : రాజీవ్‌గాంధీ దేశం కోసం తన ప్రాణాలను అర్పించారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్వర్గీయ రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అతి పిన్న వయసులోనే దేశంలోనే అత్యున్నత పదవిని చేపట్టి ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ఆయన చెప్పారు. అందులో భాగంగానే 25 సంవత్సరాలకు ఉన్న ఓటుహక్కును 18 సంవత్సరాలకే కల్పించి దేశ నిర్మాణంలో యువతను భాగస్వామ్యం చేశారని ఆయన తెలిపారు. ఐటి, కంప్యూటర్, టివి, సెల్‌ఫోన్‌లు సామాన్యుడి చెంతకు చేరుటలో రాజీవ్‌గాంధీ కృషి ఎంతో విలువైనదని వారి సేవలను కొనియాడారు. ముఖ్యంగా టెలి కమ్యూనికేషన్స్ రంగాల్లో, రైల్వే, విమానయాన సంస్థల పురోగతి సాధించింది. ముందుచూపుతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న తరుణంలో విదేశీ భక్తులు, అంతర్జాతీయ కుట్రలో భాగంగా ఎల్టీటీఈ తీవ్రవాద దాడుల వల్ల దారుణహత్యకు గురికావడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజీవ్‌గాంధీ స్ఫూర్తిని కొనసాగిస్తూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, పీర్ మహ్మద్ సాదిక్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, అబుబాకర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, ఫయామ్, మారేపల్లి సురెందర్‌రెడ్డి, మహ్మద్ ఫయాజ్, పెద్ద విజయ్‌కుమార్, మల్లు నర్సింహ్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, కౌన్సిలర్లు సయ్యద్ మోసిన్, ఖాజా పాషా పాల్గొన్నారు.

ఈ సెట్ ఫలితాల్లో

3వ ర్యాంకు

ప్రతిభ చాటిన గద్వాలవాసి రఘువర్ధన్

రఘువర్ధన్

గద్వాల ప్రతినిధి, మే 21 ప్రభాతవార్త: ఈ సెట్ పరీక్ష ఫలితాల్లో గద్వాల పట్టణానికి చెందిన ఆణిముత్యం టి రఘువర్ధన్ స్టేట్ 3వ ర్యాంకు సాధించారు. గద్వాల పట్టణ తెలుగు పేట కాలనీ కి చెందిన గద్వాల రియల్ ఎస్టేట్ అసోసియేషయన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు అలియాస్ అంజి కుమారుడు టి.రఘువర్ధన్ సోమవారం రోజు విడుదల అయిన ఈసెట్ పరీక్ష ఫలితాల్లో స్టేట్ 3వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా టి.రఘువర్ధన్ కు తల్లిదండ్రులతో పాటు బంధుమిత్రులు శ్రేయోలాభిలాషులు, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘ నాయకులు, ఏజెంట్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఘనంగా మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి

రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బిజినేపల్లిలో రాజీవ్‌గాంధి వర్ధంతి వేడుకలు

పెబ్బేరు మే 21 ప్రభాతవార్త: దేశానికి దిశ నిర్దేశం చూపిన మార్గదర్శకుడు మాజీ భారతదేశ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్‌రాములు యాదవ్ అన్నారు. పెబ్బేరు మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్‌రాములు యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ 1986 లో జాతీయ విద్యా విధానాన్ని దేశమంతటా విస్తరించే ప్రయత్నం చేశారన్నారు. అందులో భాగంగానే జవహర్ నవోదయ విద్యాలయాలను స్థాపించారని తెలిపారు. దేశంలో కంప్యూటర్ల వినియోగానికి ఊతమిచ్చారని పేర్కొన్నారు. సూపర్ కంప్యూటర్ల రూపకల్పనకు ప్రోత్సాహాన్ని అందించారని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేసేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. ఆధునిక భారతదేశానికి పునాదులు వేసి, అణగారిన బతుకుల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మర్కెట్ కమిటీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి , మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ముస్తాక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జయసింహారెడ్డి, రణధీర్ రెడ్డి, విజయవర్ధన్ గౌడ్, జయరామయ్య శెట్టి, వడ్డె అంజి, నాగసాని పల్లి వెంకట్‌రెడ్డి, రామాపురం సత్యనారాయణ రెడ్డి, గుర్రం గడ్డ రాజారెడ్డి, కృపాకర్ రెడ్డి, భరత్, భాను, గంధం అంజి, దేవన్న గౌడ్, ఆనంద్ సాగర్, రమేష్, మహేష్, రామాపురం బాలరాజు, నిజాం, షఫీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొత్తకోటలో రాజీవ్ గాంధీ వర్ధంతి

కొత్తకోట మే 21 ప్రభాతవార్త : దివంగత నేత మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతి వేడుకలు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో పట్టణ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు మేస్త్రీ శ్రీనివాస్ , బీచుపల్లి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు . స్థానిక గాంధీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్ జె బోయోజ్ మాట్లాడుతూ దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి గ్రామాలకు అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి రూపు తీసుకువచ్చిన మహానుభావుడు దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలోకి నడిపిన రథసారథి రాజీవ్ గాంధీ 40 ఏళ్ల వయసులో భారతదేశానికి ఆరవ ప్రధానమంత్రి అయ్యారని గుర్తు చేశారు . భారత ప్రభుత్వం మరణానంతరం రాజీవ్ గాంధీ కి దేశ అత్యున్నత పౌర పురస్కారం ఆయన భారతరత్నాన్ని ప్రధానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పీజే బాబు, మాజీ సర్పంచు ధన్వాడ బాలస్వామి, మున్సిపాలిటీ కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ జెయం మీషెక్, మాజీ సర్పంచు బాలస్వామి, మాజీ వార్డు మెంబర్లు సలీంఖాన్, గంగు బాల్‌రెడ్డి, మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జె.సుభాష్, రాఘవేందర్‌గౌడ్ , సయ్యద్ లాల్, రెడ్డి జగన్, రాములు యాదవ్, వి.హరీష్ రెడ్డి, సంద వెంకటేశ్, సాయిల్ యాదవ్, కృష్ణ, గోకరయ్య నాయుడు, ఎండి సుల్తాన్, మహమ్మద్ ఎజాస్, బాలకొండయ్యాయాదవ్, కురుమూర్తి నాయుడు, రాంలాల్ నాయక్, టైలర్ గఫార్, జె.నవీన్, జె.బాబన్న ఇమ్రాన్ ఖాన్, లక్ష్మయ్య యాదవ్, సయ్యద్ సిరాజుద్దీన్, అంజన్న యాదవ్, నవీన్ రెడ్డి, దిలీప్ రెడ్డి, జె.కురుమయ్య, వెంకటయ్య నాయుడు, మహేశ్, కైసర్, కొత్వాల్ చోటు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేసిన వ్యక్తి రాజీవ్‌గాంధీ

బిజినేపల్లి,మే 21 ప్రభాతవార్త : స్థానిక సంస్థలు గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేసిన గొప్ప మహనీయుడు రాజీవ్‌గాంధి ఆలోచనలను ముందుకు తీసుకుపోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెటి తిరుపతయ్య అన్నారు. మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో మంగళవారం స్వర్గీయ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి పలువురు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం తీసుకురావాలని 73,74 అమెండ్మెంట్ ద్వారా పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడానికి కేంద్రం నుంచి గ్రామ పంచాయ తీలకు నేరుగా నిధులను పంపించే వ్యవస్థను ఆనాటి ప్రధానిగా రాజీవ్‌గాంధి చేసిన విషయాన్ని దేశంలో ఉన్న స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు గుర్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు అన్నారు. కంప్యూటర్ విద్యను అమలు చేసి, దేశంలోన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీని అని, రాజీవ్‌గాంధి కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవకే అంకితమైందని నగేష్ అన్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడని కత్తె ఈశ్వర్ కొనియాడారు. ఐటి రంగంలో విప్లవాత్మక మార్పులు, సాంకేతిక రంగాన్ని రాజీవ్ పరుగులు పెట్టించారని సీనియర్ నాయకులు ముక్తార్ చెప్పారు. కార్యక్రమంలో అజీస్, నజీర్, జజుర్, మహమూద్ ఖాన్, గోపాల్‌రెడ్డి, మల్లయ్య, మిద్దెసూరి, ఎర్ర రాములు, మిద్దె కురుమూర్తి, మైబూ, అంజద్, మిద్దె కురుమూర్తి, తౌఫిక్ వలి, మిద్దె కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

ఆత్మకూరు మే 21 ప్రభాతవార్త : భారతదేశ మార్గ నిర్దేశకులు మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలను మంగళవారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మఖ్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసీ రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1986లో జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే నవోదయ గురుకుల పాఠశాలలకు మార్గదర్శకంగా రాజీవ్ గాంధీ నిలిచారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో విస్తరించినటువంటి ఆధునిక సాంకేతికతను రాజీవ్ గాంధీ ఆనాడే అందిపుచ్చుకొని దేశంలో సాంకేతికతను విస్తరింపచేసేందుకు తన వంతు కృషి చేశాడని ఆయన పేర్కొన్నారు దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన కాంగ్రెస్ పార్టీ ఆనాటి నుండి గాంధీ కుటుంబం దేశానికి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ సేవకు అంకితం ఆయ్యారని ఆయన అన్నారు.ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంస్కరణలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని పునాదులు వేసిన విషయాన్ని నేతలు గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

అమరచింత మే 21 ప్రభాతవార్త : మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలు అమరచింత మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్, డిసిసి, జిల్లా కార్యదర్శి , అయూబ్ ఖాన్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి , కేశం నాగరాజుగౌడ్ మాట్లాడుతూ , భారతదేశంలో సాంకేతిక పరిజ్ఞానం టెక్నాలజీ అమలుపరిచి దేశంలో ఐటీ, టెలికం రంగాన్ని దేశంలో విస్తరింప చేయడానికి ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నత అనేక సంస్కరణలు అమలు చేశారని అందులో భాగంగా 1986 లో దేశంలో జాతీయ విద్యా విధానాన్ని దేశంలో అమలు చేయడానికి ఎంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కేజీ మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి, తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, ఏకే వెంకటేశ్వర్ రెడ్డి,శ్యాం కుమార్ , రవికాంత్, ప్రకాశం, తౌఫిక్,పోతూ శ్రీధర్, మాకం శ్రీను, విష్ణు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాకులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వర్ధంతి సభలో మాట్లాడుతున్న పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్

ఛాంపియన్‌షిప్ పోటీల్లో మక్తల్ విద్యార్థుల ప్రతిభ

మక్తల్,మే 21 ప్రభాతవార్త : 2వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ ఊషూ చాంపియన్‌షిప్ ఈనెల 18వ తేదీన నిజాంబాద్ టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ ఊషూ పోటీలలో డ్రాగన్ షోటోకాన్ కరాటే విద్యార్థులు వెండి, కాంస్య పతకాలు సాధించినట్లు కరాటే వ్యవస్థాపకులు సలంబిన్ ఉమర్ ఇండియా చీఫ్ అండర్ 14 ఇయర్స్ 48 కేజీ విభాగంలో మాయ వెండి పతకం, అండర్ 14 ఇయర్స్ బాలుర విభాగంలో యు. శ్రీనివాస్ కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను మక్తల్ ఎమ్మెల్యే క్యాంపస్‌లో వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే వారిని సన్మానించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.డ్రాగన్ షోటోకాన్ కరాటే డు స్పోర్ట్స్ చీఫ్ ఎగ్జామినర్ సి.అంబ్రెష్, వైస్ ప్రెసిడెంట్ కె. అంజన్ ప్రసాద్, ఉషు నారాయణపేట డిస్ట్రిక్ సెక్రెటరీ మొహమ్మద్, సలీం, ట్రెజరర్ అశోక్, వంశీ పాల్గొన్నారు.

కారు-ఆటో ఢీ... పలువురికి గాయాలు

వెల్దండ, మే 21 ప్రభాతవార్త: కారు-ఆటో ఢీకొని పలువురికి గాయాలైన సంఘటన వెల్దండ మండల కేంద్రంలో రైస్‌మిల్లు సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై రాత్రి 7.15 సమయంలో వెల్దండ మండలం ఖైరాపూర్ గ్రామానికి చెందిన లింగయ్య ఆటోలో చారకొండ మండలం పడమటి తాండకు చెందిన రైతులు పత్తి విత్తనాలు తేవడానికి భూత్పూర్ వెళ్లి తీసుకొని వస్తున్న క్రమంలో ఆకృతి గార్డెన్ రోడ్డులో ఆటో టర్నింగ్ అవుతుండగా హైదరాబాద్ నుంచి వస్తున్న కారు ఆటోను ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న రైతులు నేనావత్ భాస్కర్, కొర్ర లక్ష్మణ్, గోపాల్, మద్యా, సీతారం, అంజ్యా,గోపాల్‌తో పాటు పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని క్షతగాత్రులను కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

ప్రాణదానం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ...

ఉమ్మడి మండలాల ఇన్చార్జ్ సత్య శిలారెడ్డి

గోపాలపేట మే 21 ప్రభాతవార్త : ప్రపంచ శాంతి కోసం ప్రాణదానం చేసిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జ్ సత్యశిలారెడ్డి అన్నారు. మంగళవారం గపాలపేట మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళుల ర్పించారు. ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

మేఘన్న అభయహస్తం ద్వారా ఆర్థిక సహాయం

రేవల్లి మే 21 ప్రభాతవార్త : రేవల్లి కేంద్రంలో కుంటోళ్ల మల్లేష్ తండ్రి సవరయ్య 55 సంవత్సరాలు ఆరోగ్యం బాగాలేక చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని ఉమ్మడి మండలా ఇన్చార్జ్ సత్యశిలా రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు దృష్టికి తీసుకుపోగా తూడి మేఘారెడ్డి అభయహస్తం ద్వారా చనిపోయిన కుంటోళ్ల మల్లేష్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో వాడల పర్వతాలు రేవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ యాదవ్, కృష్ణ సుధాకర్ బాలయ్య మల్లేష్, వెంకటయ్య, సుబ్బయ్య, శీను, మల్లేష్, సురేష్,వెంకటేష్ బాలయ్య షఫీ, అజిత్, దేవయ్య, బాలయ్య ,స్వామి పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక

రేవల్లి మే 21 ప్రభాతవార్త : రేవల్లి మండల కేంద్రంలో ప్రియతమా మాజీ ప్రధాని కీ.శే రాజీవ్ గాంధీ 31వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడల పర్వతాలు ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ 31 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశానికి ఇలాంటి నాయకులు ఎంతో అవసరమని ఆయన కొనియాడారు. అనంతరం రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అరటి పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సురేష్, సుధాకర్, బాల్‌రెడ్డి, ఎద్దుల కురుమయ్య, సుబ్బయ్య, సుధాకర్, అజీమ్, షఫీ, ఖాదర్బాషా, బాలయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి మిత్రులు

వెల్దండ, మే 21 ప్రభాతవార్త:మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన వసంతపు మహేష్‌యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో మహేష్ కుటుంబానికి 10వ తరగతి స్నేహితులు మంగళవారం కొట్ర గ్రామంలో మహేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ.27వేల నగదును మహేష్ కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో మిత్రులు మట్ట చంద్రకాంత్‌గౌడ్, కొండలుయాదవ్, సాయిబాబు, గణేష్‌గౌడ్, వెంకటేష్, రాఘవేందర్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

మక్తల్,మే 21 ప్రభాతవార్త : పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి 2024 సంవత్సరంలో 9 జిపిఎ సాధించిన విద్యార్థినీ, విద్యార్థులు పదవ తరగతి సి. సాన్విక, కె. సాత్విక, బి. నిషిత, జె. రోజా, బి. రూపిక, బి. ప్రణవ్, జి. హన్సిక, ఎస్.మైత్రి, వి.శ్రీ వత్సల్, పి.రాజ్‌కుమార్, ఎం. అచల్, ఎం. సంజన, ఎం. సాధన, వి. రవితేజ ఇంటర్ 2024లో 90 శాతం ప్రతిభ కనబర్చిన విద్యార్థుల్లో సిద్ధార్థ, కె. నేత్ర, భరత్‌కుమార్, ఆశ్రిత్‌కుమార్, బి. ప్రవళి, యశ్వంత్, కార్తీక్, సిద్ధార్థ, ఎన్.వర్ష, ఓ. సృజన సుమారు 20 మంది విద్యార్థినీ విద్యార్థులకు మెమెంటో, ప్రశంసాపత్రాలు, బహుమతులు (బాలాజీ జనరల్ స్టోర్)తో పాటు మహిళలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని హాజరై తల్లిదండ్రులు ఇలా ప్రోత్సహించడం వలన పిల్లలు చదువులో బాగా రాణించి, ఉన్నతమైన చదువుతో పాటు మన మక్తల్ పేరును నిలబెట్టే సత్తాచాటి, నేటి బాలలే రేపటి పౌరులని పెద్దలు అభివర్ణించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్‌గుప్త, బోరిశెట్టి భాస్కర్, మనసాని వెంకటేష్, నారాయణపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, మహిళా సంఘం అధ్యక్షురాలు మనసాని సరళ, కొత్త విజయలక్ష్మి, బోరిశెట్టి, పద్మ, పద్మావతి, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లపై బిజెపిది కపట ప్రేమ..

సిపిఎం రాష్ట్ర నాయకుడు ఎంవి రమణ..

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు ఎంవి రమణ

గద్వాల ప్రతినిధి మే 21 ప్రభాతవార్త : రిజర్వేషన్ల పై బిజెపిది కపట ప్రేమ, అని అధికారం కోసం అడ్డగోలుగా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నదని సిపిఎం రాష్ట్ర నాయకులు ఎంవి రమణ విమర్శించారు. మంగళవారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏ. పరంజ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అథిధిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో 5 దశలు ముగిసే నాటికి బిజెపికి ఓటమి భయం పట్టుకున్నదని అందుకే ప్రజల దృష్టి మరల్చేందుకు తద్వార ఎన్నికలో లబ్ధి పొందేందుకు రిజర్వేషన్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు రాజ్యాంగాన్ని మారుస్తామని రిజర్వేషన్లు రద్దు చేస్తామని బిజెపి అగ్ర నాయకులే బహిరంగంగా ప్రకటించారని అన్నారు. మండల్ కమిషన్ నివేదికను వ్యతిరేకించిన మొదటి పార్టీ బిజెపినేనని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన వెంటనే ప్రారంభించాలని కులగణన పూర్తి చేసిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించాలని డిమండ్ చేసారు సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంటస్వామి మాట్లాడుతూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలలో వర్షానికి తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాలలో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేసారు జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు సక్రమంగా జరగడం లేదని కూలీలకు మస్టర్లు పే స్లీప్ లు ఇవ్వకుండా పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా కనీస కూలీ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం వంటి సమస్యలు ఉన్నాయనీ వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఐజ మున్సిపాలిటీలోని పెద్దవాగు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాక ప్రయాణికులు, పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది నియామకంలో వారి పని విధానంలో అనేక అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని కావున ఇప్పటివరకు జరిగిన సిబ్బంది రిక్రూట్మెంట్ పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అదే సందర్భంగా విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న వైద్యులు సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమండ్ చేశారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు ఆర్డీఎస్ ను ఆధునికరించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు రేపల్లే దేవదాసు, వీపీ నరసింహా, నర్మద, ఉప్పేర్ నరసింహ, ఈదన్న తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి..

కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి

పెద్దమందడి మే 21 ప్రభాతవార్త : దేశ సేవ కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు, భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ పెద్దమందడి మండల సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పెద్దమందడి మండల కేంద్రంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో తూడి శ్రీనివాస్ రెడ్డితో పాటు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశ సేవలో కోసం ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ ప్రాణాలను కోల్పోయారని , దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబమని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి , పార్టీ ప్రతిష్టతకు పార్టీ పథకాలను ప్రతి గడపగడపకు చేర్చి నిరుపేదలందరికి లబ్ధి చేకురేలా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయా గ్రామాల నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి సభ్యులు వెంకటస్వామి , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశము

గద్వాల ప్రతినిధి మే 21 ప్రభాతవార్త : జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశమునకు నేడు ఉదయం 10:30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ జోగులాంబ గద్వాల (పాత మండల పరిషత్ భవనము) సమావేశ మందిరములో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కె. సరిత అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది.

బెస్ట్ ఆవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి...

జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి శ్రీనివాస్

గద్వాల ప్రతినిధి మే 21 ప్రభాతవార్త : 2024-2025 విద్యాసంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠవాలల్లో 3వ,5వ,8వ తరగతులలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల్ జిల్లా నందు మొత్తం 5 ఖాళీలు ఉన్నాయని, జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థులు మాత్రమే అర్హులు అని , అభ్యర్థుల నుండి ఈ నెల 21 నుండి జూన్ 6వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థి యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50లక్షలలోపు , పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల లోపు ఉండాలన్నారు. కుల దృవీకరణ పత్రం , ఆదాయ దృవీకరణ పత్రం,పుట్టిన తేదీ, స్వస్తలం సర్టిఫికేట్, పాఠశాల బోనఫైడ్, ఆధార్ కార్డు,2 పాస్ సైజ్ ఫోటోలు ఉండాలని చెప్పారు. ధ్రువీకరణ పత్రాలపై గెజిటెడ్ అధికారిచే తప్పనిసరిగా అటా స్టేషన్ చేయించాలన్నారు. ఏ ఒక్క సర్టిఫికేట్ లేకున్నా దరఖాస్తు ఫారలు తిరస్కరించబడును. దరఖాస్తు ఫారంలు గిరిజన బాలుర వసతి గృహం గద్

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని
పెంచిన ఘనుడు రాజీవ్‌గాంధీ

రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 21, ప్రభాతవార్త:ప్రపంచ దేశాల సంపతికి ధీటుగా మన దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించి దేశ పురోగాభివృద్ధిలో రాజీవ్‌గాంధీ చేసిన పాలన ఇప్పటికి దేశ ప్రజల్లో చెరగని ముద్రగా నిలిచిపోయిందని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే దేశానికి పట్టుకొమ్ములైన పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందే దిశగా కొనసాగుతుందన్నారు. తొలిసారిగా పంచాయతీ రాజ్ చట్టాన్ని రూపొందించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కిందన్నారు. ప్రపంచ దేశాలతో పాటు భారత దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథం వైపు నడిపించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికి స్వార్థ చింతన లేని, దేశ ప్రయోజ నాలు కాపాడే పునాదులపై పనిచేస్తూ ప్రాణాలర్పిస్తున్నారని, ఇదే తరహాలో ఇందిరగాంధీ, రాజీవ్‌గాంధీ బలిదానాలను గుర్తు చేశారు. యువతకు రాజీవ్‌గాంధీ మార్గదర్శిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి..

రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, మే 21, ప్రభాతవార్త:దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అన్నారు. మంగళవారం రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలో జీఎస్ఆర్ కార్యాలయంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ 7వ ప్రధానిగా రాజీవ్‌గాంధీ ముందుచూపుతో సాంకేతిక రంగాన్ని ప్రవేశ పెట్టిన మహానీయుడని పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మరువలేనివని, రాజీవ్‌గాంధీ ఆశయ స్ఫూర్తితో ఆయన కలలను సాకారం చేసేందుకు రాహుల్‌గాంధీ వస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావడంతో రాజీవ్‌గాంధీ పాలనను తలపించేలా భారతదేశాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతారన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయికుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, నాయకులు షాన్‌వాజ్‌ఖాన్, లింగారెడ్డి, జిల్లెల్ల రాములు, రాకేష్, రవిగౌడ్, రేష్మాబేగం, సదానందం, జమ్ముల శ్రీకాంత్, సంతుయాదవ్, శివ, దున్న సురేష్, నవీన్, మురళి తదితరులు ఉన్నారు.

ఘనంగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

వెల్దండ, మే 21 ప్రభాతవార్త:బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోరాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను వెల్దండ మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్ గ్రామంలో ఆయన పేరిట కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్‌కుమార్, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, శేఖర్ ముదిరాజ్, నాయకులు నిరంజన్, నర్సింహ్మ ముదిరాజ్, కొండలుయాదవ్, ప్రభాకర్, చల్లా మధుసూదన్‌రెడ్డి, గణేష్, శంకర్‌నాయక్, రవిగౌడ్, కొండలుయాదవ్, శేఖర్, నిరంజన్, ఆనంద్, శ్రీను, రమేష్‌గౌడ్, దేవేందర్, జంగయ్య, మైసయ్య, ప్రవీణ్, శ్రీనివాస్‌గౌడ్, నాగయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి

కొల్లాపూర్,మే 21 ప్రభాతవార్త : కొల్లాపూర్ పట్టణంలో శ్రీవాణి విద్యా నిలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగినేని జగదీశ్వరుడు మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రిగా రాజీవ్‌గాంధి సేవలు అమోఘం అని విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాలలో, విజ్ఞాన రంగాలలో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపారని ఆయన అన్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా అనేక సంక్షేమ పథకాలు జవహర్ యోజన, ఇందిరా ఆవాజ్ పథకాలు ప్రవేశపెట్టి, పేద, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలకు ఎంతో మేలు చేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్‌గాంధీ అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు స్వీట్‌లు పంచి పెట్టారు. కార్యక్రమంలో రంగినేని జగదీశ్వరుడుతో పాటు లాయర్ మధుసూదన్‌రావు, జమిల్, వెంకటస్వామి పాల్గొన్నారు.

విధి వక్రీకరించినా..
అండగా నిలిచిన మిత్రులు..!

- అపరమేధావి బాలస్వామికి డిగ్రీ ఫ్రెండ్స్ భరోసా..
- టెన్త్,ఇంటర్, డిగ్రీ అన్నింట్లో క్లాస్ టాపర్..
- డిగ్రీ థర్డ్ ఇయర్‌లో మానసిక స్థితిలో మార్పు
- బాలస్వామికి బాల్య మిత్రుల అండ
- మేమున్నామంటూ రూ.లక్ష ఆర్థికసాయం

బాలస్వామి

మహబూబ్‌నగర్ బ్యూరో, మే21, ప్రభాతవార్త: కోయిలకొండ మండలం, గార్లపాడు గ్రామానికి చెందిన బాలస్వామి అపరమేధావి. తలపండిన గురువులే ఖ నీలాంటి ఇంటెలిజెంట్‌ను మేము భవిష్యత్తులో చూడలేము' అన్నారంటే ఆయన ఎంతటి ప్రతిభావంతుడో ఇట్టే అర్థమవుతుంది. పది నుంచి డిగ్రీ దాకా అన్నింట్లో టాపర్. తండ్రి ఊరూరు తిరిగి బట్టలు అమ్ముకుంటూ, జీవనం సాగిస్తూ తన కొడును చదివించే వాడు. టెన్త్‌లో టాపర్‌గా రావడంతో తండ్రి ఎంతో సంబుర పడి ఇంటర్ మహబూబ్‌నగర్‌లో చదివించాడు. ఇంటర్‌లోనూ కాలేజీ టాపర్‌గా నిలువడంతో ఆ తండ్రి ఆనందానికి అవధుల్లేవు. డిగ్రీ ఫస్ట్, సెకండియర్‌లోనూ ఫస్ట్ వచ్చాడు. కొడుకు ఎదిగి వస్తుంటే సంబుర పడ్డ నాన్న ఆనందం ఎంతో కాలం నిలువలేదు..బిడ్డ భవిష్యత్తు ఊహించుకొని మురిసిపోయిన తండ్రి సంతోషాన్ని విధి వంచింది. ఏ పురుగు ముట్టిందో..ఏ పాపం ముట్టిందో..అత్యున్నత స్థాయిలో ఉండాల్సిన బాలస్వామి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చింది. తన ఎదుగుదలను చూసి ఓర్వలేదేమో కాని..మానసిక వ్యాధి రూపంలో బాలస్వామి భవిష్యత్తును బాల్యంలోనే బంధించింది. తనకు వచ్చి రోగం నయం కావాలని తండ్రి పడ్డ తపన అంతాఇంతా కాదు.. డిగ్రీ పరీక్షలు కూడా రాయలేని స్థితిలోకి వెళ్లిన తన కొడుకును చూసి తండ్రి మంచం పట్టాడు. కోలుకోలేక అంతలోనే తనువు చాలించాడు. తల్లికి ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో కుటుంబ బాధ్యత అంతా తన తమ్ముడిపై పడింది. ఇప్పటికీ తనను తన తమ్ముడు ఆయన భార్య కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు. ఎప్పటికైనా మంచి వాడు కాలేడా..రోగం నయం అయి తన అన్నా మాములు మనిషిగా మారాలని నిత్యం దేవుడిని వేడుకుంటున్నారు.

డిగ్రీలోనే ఆగిన మేధస్సు..

బాలస్వామికి చిన్నప్పటి నుంచి మ్యాథమెటిక్స్‌లోనే కాదు అన్ని సబ్జెక్టులోనే టాప్ మార్కులే వచ్చేవి. అతని మార్కులు చూసి ఊరే గర్వపడేదంటే ఆశ్చర్యం కాదు. అయితే అంతటి మేధావి తన తెలివి తేటలు అన్ని డిగ్రీలోనే నిలిచిపోయాయి. తన మానసిక స్థితి కూడా డిగ్రీతోనే ముగిసింది. ఇప్పటికీ డిగ్రీకి సంబంధించిన అన్ని విషయాలు, సబ్జెక్టుతో సహా చెప్పాడంటే ఆశ్చర్యం వేయకతప్పదు. అంతే అతని ప్రతిభను చూసి కాలమే ఈర్ష్య పెంచుకున్నదో..అతిని ఎదుగుదలను అక్కడితోనే నిలిపివేసింది. డిగ్రీ ఫైన్ ఇయర్ తర్వాత ఇంకా ఏ పని చేయలేదు. అప్పటి నుంచి ఇంట్లోనే ఉంటున్నాడు. అన్ని తానై తన తమ్ముడు రాముడికి లక్ష్మణుడిలా కొండంతా అండగా అంటూ కడుపులో పెట్టుకుని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ప్రభుత్వ స్పందించి, దాతలు సహకరించి తన మానసిక స్థితిని బాగు చేస్తే నలుగురికి తన మేధస్సు ఉపయోగపడుతుందని అంటున్నారు.

బాలస్వామికి రూ.లక్ష ఆర్థికసాయం అందజేస్తున్న డిగ్రీ స్నేహితులు

అపరమేధావి బాలస్వామి..

డౌట్స్ ఉన్నా బాలస్వామిని అడిగేవాడిని. అన్నింట్లో ముందుండే వాడు. అపరమేధావి. స్కూల్, కళాశాలలో క్లాస్ ఫస్ట్.డిగ్రీలో మ్యాథమెటిక్స్‌లో 150కి 150 రావడం అనేది అప్పట్లో ఎక్కడా వినలేదు. అతని ప్రతిభకు ఎక్కడికో వెళ్తాడనుకున్నాం, మానసిక స్థితి వల్ల ఇలా కావడం చాలా బాధ కలిగించింది. ఎంవీఎస్ డిగ్రీ కళాశాల స్నేహితులకు ఈ విషయం చెప్పడంతో అందరు స్పందించారు. రూ.లక్ష ఆర్థికసాయం అందించాం. బాలస్వామికి ఇక ముందు కూడా అండగా ఉంటామని అందరు చెప్పడం చాలా సంతోషం.

- రవీందర్‌రెడ్డి (బాలస్వాతి డిగ్రీ మిత్రుడు)

ఆర్థిక సాయం అందించిన ఎంవీఎస్ కళాశాల మిత్రులు బాలస్వామి మానసిక స్థితిని తెలుసుకున్న తన డిగ్రీ మిత్రులు భావోద్వేగానికి గురయ్యారు. అంతటి ప్రతిభ కలిగి తమకంటే ఉన్నత స్థాయిలో ఉండాల్సిన మిత్రుడి మానసిక స్థితి చూసి చలించిపోయారు. తోటి మిత్రుడు రవీందర్‌రెడ్డి విషయాన్ని వాట్సాప్ గ్రూప్ ద్వారా అందరికీ తెలియపర్చడంతో అంతా కలిసి బాలస్వామికి అండగా నిలిచారు. మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ 1992-95 బ్యాచ్ విద్యార్థులు సమావేశమయ్యారు. మహబూబ్‌నగర్‌లోని బాలస్వామిని అతని తమ్ముడిని కలిశారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. బాల్య స్మృతులను నెమరువేసుకున్నారు. డిగ్రీ, ఇంటర్‌లోని కొన్ని సంఘటనలు, సన్నివేశాలను గుర్తుకుచేసుకొని బాలస్వామితో మమేకమయ్యారు. మేమున్నామంటూ భరోసానిస్తూ రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. స్నేహితులంటే కేవలం సంతోషంతో ఎంజాయ్ చేయడంలోనే కాదు..ఆపదలో ఉంటే ఆదుకుంటాం..తోటి మిత్రుడికి కష్టాలు వస్తే కన్నీళ్లు తుడుస్తాం అంటూ భరోసింపారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది ఉన్నా తమను సంప్రదించాలంటూ ఆత్మీయతను పంచారు.

వ్యవసాయ పరిశోధనా స్థానం విత్తన మేళా..

బిజినేపల్లి,మే 21 ప్రభాతవార్త : రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలనే ఉద్దేశంతో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం పాలెం వారి ఆధ్వర్యంలో ఈనెల 24న విత్తనమేళా నిర్వహిస్తున్నట్లు సహ పరిశోధనా సంచాలకులు డా. ఎం. మల్లారెడ్డి తెలిపారు. విత్తన మేళాలో వివిధ రకాల పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తన రకాలను విక్రయానికి అందుబాటులో ఉంచడంతో పాటు పంటల సమగ్ర సమాచారం గురించి శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ప్రాంతీయ పరిశోధన స్థానంలో గల వివిధ రకాల పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వరి విత్తనం ఆర్ఎన్ఆర్ 15048 బ్యాగ్ సైజ్ 15 కేజీలు, కెజి విత్తం ధర రూ. 50, కెఎన్ఎం 1638 బ్యాగ్‌సైజ్ 20 కేజీలు, కేజీ విత్తనం ధర 48, వేరుశనగ విశిష్ట బ్యాగ్ సైజ్ 20 కేజీలు, కేజీ విత్తనం ధర రూ.108, తెల్లజొన్న సిన్‌వి 41, బ్యాగ్ సైజ్ 3 కేజీ, కేజీ విత్తనం ధర రూ. 90, పచ్చజొన్న విత్తనం పివైపిఎస్2 బ్యాగ్ సైజ్ 3 కేజీలు, కేజీ విత్తనం ధర 150, కంది విత్తనం పిఆర్‌జి 176, బ్యాగ్ సైజ్ 3 కేజీ, కెజి విత్తనం ధర రూ. 150, మినుము విత్తనం రకం ఎంబిజి 1070, బ్యాగ్ సైజ్ 6 కేజీ, కేజీ విత్తనం ధర 150, పెసర విత్తనం రకం ఎంజిజి 385, బ్యాగ్ సైజ్ 6 కేజీ, కేజీ విత్తనం ధర రూ. 140, ఆముదం రకం పిసిహెచ్ 111, బ్యాగ్‌సైజ్ 2 కేజీ, కేజీ విత్తనం ధర రూ. 350, ఉలవలు రకం పాలెం 1, బ్యాగ్ సైజ్ 4 కేజీలు, కేజీ విత్తనం ధర 110, రాగి విత్తనం రకం పిఆర్ఎస్ 38, పిఆర్ఎస్‌డబ్ల్యు 43, బ్యాగ్‌సైజ్ 2 కేజీ విత్తనం ధర 75, సజ్జ విత్తనం రక పిబిహెచ్ 1625 బ్యాగ్ సైజ్ 2 కేజీ విత్తనం ధర 100, కొర్ర విత్తనం రకం పిశెచ్ఎస్ 22, బ్యాగ్ సైజ్ కెజీ విత్తనం ధర 65 కృషి విజ్ఞాన కేంద్రం, పాలెంలో ఉన్న వివిధ రకాల పంటల విత్తనాలు, వరి విత్తనం రకం జెజిఎల్ 24423 బ్యాగ్ సైజ్ 25 కేజీ, కేజీ విత్తనం ధర రూ. 44, కంది విత్తనం రకం పిఆర్‌జి 176 అండ్ టిడిఆర్‌జి 59, బ్యాగ్ సైజ్ 3 కేజీ కేజీ విత్తనం ధర 150 పైన పేర్కొన్న రకాల విత్తనాలు 24.05.2024 (విత్తన మేళా) నుండి రైతులకు అందుబాటులో ఉంటాయని వివరించారు. విత్తనాల కొరకు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. ప్రాంతీయ పరిశోధన స్థానం పాలెం 9490409163,6300820238.

గురువులను సన్మానం చేసిన పూర్వపు విద్యార్థులు..

చదువుకున్న పాఠశాలలకు చేయూతనివ్వాలి ..రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య

గద్వాల ప్రతినిధి మే 21 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో మంగళవారం 2006,2007 సంవత్సరపు పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జి. కృష్ణయ్య, ప్రధాన ఉపాధ్యాయులు విజయప్రభ, రిటైర్డ్ ఉపాధ్యాయుడు బిసి రెడ్డి, ఉపాధ్యాయురాలు ఉషారాణి హాజరయ్యారు. 2006,2007 పదవ తరగతి విద్యార్థులు పూర్వ పాఠశాలకు సహాయ సహకారాలు అందించాలని, పదో తరగతిలో మెరిట్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తమ వంతు ప్రోత్సాహాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య కోరారు. పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తమ వంతుగా సహాయ సహకారాలు ఇస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. 18 సంవత్సరాల తర్వాత ఇదే పాఠశాలలో కలుసుకోవడం ఉపాధ్యాయులు చూపిన మార్గదర్శకత్వంతో వివిధ రంగాల్లో స్థిరపడం సంతోషంగా ఉందని, ఉపాధ్యాయులను సన్మానించడం మరపురాని అనుభూతి కలుగుతుందన్నారు. పూర్వ విద్యార్థులు సంతోషంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీకాంత్, ఆంజనేయులు, వెంకటేష్, రేణుక, ఇందిర, రాణి, ప్రియాంక, ఇందిరమ్మ, శంతమ్మ, యామా రెడ్డి, పరశురాముడు, ఖాజా బాషా, విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

ఈనెల 23న శ్రీశ్రీశ్రీ సద్గురు అలిపీరా సాహెబ్ స్వామి ఉరుసు ఉత్సవాలు..

అయిజ మే 21 ప్రభాతవార్త : శ్రీశ్రీశ్రీ సద్గురు గుడికల్ అల్లిపీరా స్వాములవారి ఉరుసు మహోత్సవ కార్యక్రమం మే 23 గురువారం నిర్వహిస్తున్నట్లు గుడికల్ దర్గా ట్రస్ట్ నుంబర్ శివరాం ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్‌లో గుడికల్ భక్తాదులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 మే 23 వ తేదీ గురువారం శ్రీశ్రీశ్రీ సద్గురు గుడికల్ అల్లిపీరా స్వాములవారి గంధ మహోత్సవ కార్యక్రమం , 24వ తేదీ ఉరుసు మహోత్సవం ఘనంగా జరుగుతుందన్నారు. ఎమ్మిగనూర్ మండలం గుడికల్ గ్రామంలో ఉర్సు మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తాదులు, ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమాన్ని నెరవేర్చాలని తెలిపారు.దేశంలో కులమాతాలు ఎన్ని ఉన్నా సర్వమత సారాంశం ఒక్కటే అన్నారు. ఆధ్యాత్మిక చింతనలోనే మానసిక సమైక్యత ప్రశాంత లభిస్తుందన్నారు. మనిషి నైతిక విలువలు పెరిగి జాతీయ సమైక్యత భావం కలిగి ఉండాలన్నారు. పిల్లలను చిన్నతనంలోనే దైవచింతనం వైపు మొగ్గు చూపితే వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు సుగమమవుతుందన్నారు. సమాజంలో ప్రజలందరూ హింసను వీడి ఆహింసా మార్గంలో నడిచినప్పుడే జన్మకు సార్థకత వస్తుందన్నారు. భగవంతుని గురించి తెలుసుకునేందుకు గురు కృప ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో గుడికల్లు స్వాములవారి భక్తాదులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

రాజీవ్‌గాంధి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

అడ్డాకుల,మే 21 ప్రభాతవార్త : అడ్డాకుల మండలం భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ భారతరత్న రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని మంగళవారం అడ్డాకుల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడు. భారతదేశానికి ఐటి రంగంలో అభివృద్ధి పరిచి యువతకు 18 సంవత్సరాలకే ఓటుహక్కు కల్పించిన మహా నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ జగదీశ్వర్, జిల్లా కాంగ్రెస్ కార్య దర్శి గంగుల విజయమోహన్‌రెడ్డి, లక్ష్మినారాయణ, సీనియర్ నాయకులు ఎం. రాములు, ఎలుసరి బాలయ్య, దశరెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, భీమన్నయాదవ్, దానం వెంకటయ్య, దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫి అహ్మద్, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం. శరత్‌కుమార్‌రెడ్డి, కందూర్ సింగిల్ విండో డైరెక్టర్ బుచ్చన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు హన్మంతు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పరుషరాములు, జగదీష్, రవిందర్‌రెడ్డి, మేఘనాథ్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోహన్, విలేజ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, మోహన్, రమేష్, ఎం. రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

రాజీవ్ గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

మక్తల్,మే 21 ప్రభాతవార్త : మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధి చిత్రపటానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలమాలతో నివాళులర్పించారు. సదానంతరం రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి

ఇటిక్యాల,మే 21 ప్రభాతవార్త : భారతరత్న భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు నరసింహులుయాదవ్, రుక్మానందరెడ్డి, సూర్యకాంతరెడ్డి, నర్సి రెడ్డి, తిమ్మారెడ్డి, బజారన్న, యువరాజు, ప్రభుదాసు పాల్గొన్నారు.

వైభవోపేతంగా శ్రీశ్రీశ్రీ

రేణుకా ఎల్లమ్మ కళ్యాణోత్సవం..

- కళ్యాణోత్సవ వేడుకలకు హజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కల్వకుర్తిరూరల్, మే 21 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ కళ్యాణోత్సవం వైభవోపేతంగా కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పలుస కుటుంబానికి చెందిన సభ్యులు రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి కృపకు పాత్రులు కావాలన్నారు. గ్రామీణ దేవతల అనుగ్రహం పొందాలని ఆయన అన్నారు.ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేతో పాటు పలువురిని శాలువాలతో సన్మానించి ఎమ్మెల్యేలకు రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిమను అందించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జిల్లెల్ల రాములు, రాకేష్‌కుమార్, నాయకులు సంతుయాదవ్, నిర్వాహకులు పలుస జంగయ్యగౌడ్, నరేష్‌గౌడ్, రవీందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, రామచంద్రయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించి ప్రతిమను బహుకరిస్తున్న దృశ్యం

భర్త అత్త మామలపై ఫిర్యాదు.. కేసు నమోదు

కొత్తకోట మే 21 ప్రభాతవార్త : అదనపు కట్నం కోసం భర్త అత్త మామలు వేదిస్తున్నారని వైష్ణవి అనే గృహిణి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మంజునాథరెడ్డి తెలిపారు. గద్వాల జోగులాంబ జిల్లాలోని రాజోలి మండలానికి చెందిన వైష్ణవి కొత్తకోటలోని భీమార్జున్ కు 10 లక్షల రూపాయలు పరిస్థితుల్లో బగారం ఇచ్చి వివాహం చేశారు. వివాహం అయినా తర్వాత రెండు నెలలు మాత్రమే తన భర్త తనతో మంచిగా ఉన్నాడని తర్వాత 10 లక్షల రూపాయలు అదనంగా కట్నం తీసుకురావాలని మామ అశోక్ ,అత్త రమాదేవి, భర్త భీమార్జున్ వేధింపులకు గురి చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తునట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా మాజీ ప్రధాని వర్ధంతి

నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహ్మదాబాద్,మే 21 ప్రభాతవార్త : భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించి నివాళులర్పిం చారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కెఎం నారాయణ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ 1984లో 40 ఏళ్ల వయసులోనే భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి అతి చిన్న వయసు గల ప్రధానిగా పేరు పొందారు. భారతదేశంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన ఘనత రాజీవ్‌గాంధికి దక్కిందన్నారు. అలాగే ఓటు హక్కును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు కుదించిన ఘనతకూడా రాజీవ్‌గాంధీదే అన్నారు. రాజీవ్‌గాంధీ డిసెంబర్ 2, 1989 వరకు కాంగ్రెస్ పార్టీ నుండి భారత ప్రధానిగా దేశ ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. చివరకు 1919 మే 21న తమిళనాడులో తీవ్రవాదుల ఆత్మాహుతి దాడిలో రాజీవ్‌గాంధి చనిపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కమతం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి శాంతి రంగ్యనాయక్, ఎంపిటిసి గూళ్ల చెన్నయ్య, మాజీ ఎంపిటిసి అక్బర్, మాజీ సర్పంచ్‌లు రామ్‌లాల్, చంపాబాయ్, ఉపసర్పంచ్ అశోక్, సీనియర్ నాయకులు అనంతగుప్తా, నాగయ్య, కొత్త నరసింహులు, గోపాల్, కేశవులు, దస్తయ్య, యువ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, భరత్‌కుమార్ పాల్గొన్నారు.

గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి..

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు దోపిడిని నియంత్రించాలి

బిసి సేన మండల ప్రధాన కార్యదర్శి నరసింహులు

మాట్లాడుతున్న బిసి సేన మండల ప్రధాన కార్యదర్శి నర్సింహులు

జడ్చర్ల,మే 21 ప్రభాతవార్త : గురుకులాల్లో వసతులు కల్పించాలని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు దోపిడి నియంత్రించాలని బిసి సేన నాయకులు డిమాండ్ చేశారు. జడ్చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి సేన మండల నాయకుల సమావేశంలో బిసి సేన మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, బిసి సేన నియోజకవర్గ కార్యదర్శి రామస్వామిలు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రిస్తామని ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తామని రవాణాశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పడాన్ని ఆహ్వానిస్తున్నామని అన్నారు. స్కూళ్ళ ప్రారంభం నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపరులను నియమించాలని, గురుకుల పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు కనీస మౌలిక వసతులతో పాటు, ఆటస్థలం కూడా లేకుండా జడ్చర్ల పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలను నడుపుతున్నారని జిల్లా విద్యాధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనిఎడల మౌలిక వసతులు కల్పించని పాఠశాలల ఎదుట బిసి సేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిసి సేన నియోజకవర్గం కార్యదర్శి రామస్వామి, శివశంకర్, సుధాకర్, రాములు, నరెందర్ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలి..

రెడ్‌క్రాస్ విద్యానిధి నుంచి మెడిసిన్ విద్యార్థులకు చెక్కుల పంపిణీ : జిల్లా కలెక్టర్ జి. రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో,మే 21 ప్రభాతవార్త : ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ విద్యానిధి సహకారంతో గాంధీ, కాకతీయ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్న సి. గోపిక, ఎం. హరితలకు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల వంతున రెండు లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అందజేశారు. నీట్ 2021లో ఉత్తమ ర్యాంక్‌ను సాధించి పేదరికం కారణంగా ఎంబిబిఎస్ విద్యనభ్యసించలేని పరిస్థితుల్లో రెడ్‌క్రాస్ విద్యానిధిని ఏర్పాటు చేసి దాని ద్వారా ప్రతి సంవత్సరం విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. రెడ్‌క్రాస్ విద్యానిధి సహకారంతో మెడిసిన్ ద్వితీయ సంవత్సరంలో 71 శాతం మార్కులతో గోపిక, 65 శాతం మార్కులతో హరితలు ఉత్తీర్ణతను సాధించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఇరువురు

21ఎంబిఎన్ఆర్ 60: చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థినిలను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ విద్యానిధి నుంచి ఎంబిబిఎస్ చదువుతున్న నలుగురు విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ డా. శ్యాముల్, కోశాధికారి ఎస్. జగపతిరావు, ఎంసి మెంబర్, యూత్ రెడ్ సమన్వయకర్త బాబుల్‌రెడ్డి, జూనియర్ రెడ్‌క్రాస్ సమన్వయర్త అశ్విని చంద్రశేఖర్, మేనేజర్ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

భూమి కొలతల్లో తేడాలు..!

తమకు సహకరించడం లేదని అధికార పార్టీ నాయకుల అత్యుత్సాహం ..

ఖిల్లాగణపురం మే 21 ప్రభాతవార్త : సర్వే చేయడంలో తేడాలు వచ్చాయని అధికార పార్టీకి సహకరించడం లేదని సన్నకారు రైతుల పొలాల్లో పలుమార్లు సర్వే చేయిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంగళవారం సన్న కారు రైతులు తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని మల్కామ్యాన్ పల్లి గ్రామానికి చెందిన చిన్నయ్య కుంటలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని కొంతమంది రైతులు గత పది సంవత్సరాలుగా పలుమార్లు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు చిన్నయ్య కుంటలోపల ఉన్న సన్నకారు రైతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన హద్దుల ప్రకారం వ్యవసాయం చేసుకుంటున్నామని ఇటీవల జరిగిన ఎన్నికలలో తమకు సమకరించడం లేదని అధికార పార్టీకి చెందిన కొందరు గత రెండు రోజులుగా చిన్నయ్య కుంటలు సర్వే చేయించి రైతుల పొలాలలో హద్దులు ఏర్పాటు చేయించారు కులాలకు ఒంద్రు మట్టిని తరలించడానికి

తమకు న్యాయం జరిపించాలని
డిప్యూటీ తాసిల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న సన్న కారు రైతులు

అనుమతి ఇవ్వాలని అధికార పార్టీ నాయకులు స్థానిక తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు సర్వేల్లో పలుమార్లు తప్పులు దొర్లాయని జిల్లా స్థాయి సర్వేయర్‌తో కొలతలు చేయించి హద్దులు ఏర్పాటు చేసిన తర్వాత ప్రభుత్వ నిర్ణయం ప్రకారం గుంటూరు మట్టిని తరలించాలని రైతులు కోరుతున్నారు. జిల్లా స్థాయి సర్వేయర్‌తో సర్వే చేయించిన తర్వాతనే బంద్రు మట్టిని తరలించాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన రైతులు చిన్నయ్య కుంటలో ఉన్న ప్రభుత్వ బూమిని గుర్తించడానికి జిల్లా స్థాయి సర్వేయర్‌తో సర్వే చేయించాలని చిన్నయకుంటకు ఆనుకుని ఉన్న రైతుల పొలాలు గుర్తించిన తర్వాత ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి తరలించడానికి అనుమతి ఇవ్వాలని సన్నకారు రైతులమైన తమకు తగు న్యాయం చేయాలని మంగళవారం స్థానిక డిప్యూటి తాసిల్దార్ దుబ్బాక పరమేష్ కు రైతులు వినతి పత్రం అందజేవారు వర్షాకాలంలో తమ పొలాలు ముంపునకు గురవుతున్నాయని ఉన్న కొద్ది పాటి పొలంలో యాసంగిలో వ్యవసాయం చేసుకోవడానికి పలువురు ఇబ్బందులకు గురి చేస్తున్నారని చిన్నపాటిదైన తమ కుంటలో ఒంద్రు మట్టి లేకపోయినా కావాలని తమల్ని ఇబ్బందులకు గురిచేయాలని దురాలోచనతో పలుమార్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు జిల్లా స్థాయి అధికారులు పట్టించుకుని తమకు తగు న్యాయం జరిపించాలని వారు కోరారు.

ఎల్ఓసిలు అందించిన జెడ్పి చైర్ పర్సన్ సరిత..

గద్వాల ప్రతినిధి మే 21 ప్రభాతవార్త : గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన పద్మమ్మ, వెంకట్రాములు లకు 2.50.000/- రెండు లక్షల యాభై వేల రూపాయలు, కేటిదొడ్డి మండలం మైలగడ్డ గ్రామానికి చెందిన వంశీ తండ్రి నగేష్ లకు 1.65.000/- ఒక లక్ష అరవై ఐదు వేల రూపాయల ఎల్ఓసి లను జెడ్పి చైర్ పర్సన్ , కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత చేతులమీదుగా లబ్దిదారులకు అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ

లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న జెడ్పి చైర్మన్ సరిత

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా వైద్యం అందించిన విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయం క్రింద ఎల్ఓసి అంజేస్తుందని సరితమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మదుసూదన్ బాబు , లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, ఆనంద్ గౌడ్, నాగశంకర్, ఎంపిటిసి మహేష్, ధరూర్ కుర్వ శ్రీనివాసులు డి.ఆర్.శ్రీధర్ చింతలన్న కరాటే సత్యం, జహంగీర్, అశోక్ ,శివ తదితరులు ఉన్నారు.

ఆధునిక పద్ధతులతో.. అధిక లాభాలు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్

మెలుకువలను పాటిస్తూ దేశ విదేశాలకు జిల్లా నుంచి మామిడి ఎగుమతి చేసి అధిక లాభాలు పొందాలని సూచించారు. రైతులు పంట సాగుతో పాటు మార్కెట్ మెళకువలను పాటించడం అతి ముఖ్యమన్నారు. జిల్లాలో ఉద్యాన పంటలపై అధికారులు కల్పిస్తున్న అవగాహన సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని తమ పంటల దిగుబడులతో పాటు అధిక లాభాల మార్కెటింగ్ మెళకువలను తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ సూచించారు. సదస్సును విజయవంతంగా నిర్వహించిన అధికారులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి మెమోంటోను బహుకరించారు. సదస్సుకు విచ్చేసిన మామిడి రైతులు జిల్లా కలెక్టర్‌కు కొల్లాపూర్ మామిడిని అందించారు. మామిడి రైతు సదస్సులో రాష్ట్ర ఉద్యానశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.ప్రేమ్‌సింగ్, నాబార్డ్ ఏజీఎం ఆర్‌పి.నాయుడు, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి బి.చక్రపాణి, వనపర్తి జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్, వికారాబాద్ ఉద్యాన అధికారి కమల, రాష్ట్ర ఉద్యాన శాఖ అధికారి మహేష్, నాబార్డ్ డీడీఎం మనోహర్‌రెడ్డి, డీఆర్‌డీఓ చిన్న ఓబులేష్, ఎల్‌డీఎం కౌశల్ కిశోర్ పాండే, కేవికె పాలెం ఉద్యాన శాస్త్రవేత్త ఆదిశంకర్, ఉద్యాన శాఖ కొల్లాపూర్ అధికారి ఎం.లక్ష్మణ్, కల్వకుర్తి ఉద్యాన శాఖ అధికారి ఇమ్రానా, మామిడి రైతులు తదితరులు ఉన్నారు.

అందరిపై భగవంతుని అనుగ్రహం ఉండాలి..

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,మే 21 ప్రభాతవార్త : మనందరిపై ఆ భగవంతుని అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పాలమూరు పట్టణం, మిథిలానగర్‌లోని ఎర్రసత్యం చౌరస్తా దగ్గర మంగళవారం హనుమత్, హయగ్రీవ, ధన్వంతరి, భూవరహ, సుదర్శన, లక్ష్మినరసింహ, ఇష్టియజ్ఞ సహిత సామూహిక షష్ఠిపూర్తి మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఘనంగా ఎమ్మెల్యేను సన్మానించి వేద ఆశీర్వాదం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లోక

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

కళ్యాణార్థం పలుకూరి తిరుమలాచార్యస్వామివారు చేపట్టిన ఈ మహత్తర యజ్ఞం చాలా విశేషమైనదని నేను ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఇలాంటి ఆధ్యాత్మిక పరిమళం వెదజల్లే కార్యక్రమాలు ఇప్పటి సాంకేతిక జీవనంలో ఎంతైనా అవసరం ఉందని ఆయన అన్నారు. పట్టణంలోని ప్రజలు అందరు కూడా అధిక సంఖ్యలో పాల్గొని మహాయజ్ఞంలో పాల్గొని సకల దేవత అనుగ్రహం పొందాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తులాభారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వినోద్‌కుమార్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, శ్రీనివాస్‌రెడ్డి, పద్మావతమ్మ పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

స్వామివారి కళ్యాణం జరిపిస్తున్న
ఆలయ నిర్వాహకులు దిడ్డికాడి గోపాల్ దంపతులు

మహ్మదాబాద్,మే 21 ప్రభాతవార్త : లక్ష్మీనరసింహస్వామి జయంతి సందర్భంగా మంగళవారం నరసింహస్వామి ఆలయాల్లో స్వామివారికి కళ్యాణం జరిపించారు. అదేవిధంగా మహ్మదాబాద్ మండల కేంద్రంలోని నరసింహస్వామి వారి ఆలయంలో ఆలయ నిర్వాహకులు దిడ్డికాడి గోపాల్ సునిత దంపతులు స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా జరిపారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు ఉమ్మడి గండీడ్ మండలం నుండి భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామివారి పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఈశ్వర య్యగౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి శాంతి రంగ్యానాయక్, రిటైర్డ్ ఉపాధ్యాయులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదంలో గేదెలు మృత్యువాత..

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన
జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య

జడ్చర్ల,మే 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని శికర్‌గాన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు బండ్ల రాములుకు చెందిన నాలుగు గేదెలు మృతి చెందాయి. గేదెలను మేపడానికి రాములు కోడలు లక్ష్మి మేపడానికి తోలుకుపోవడం వల్ల మార్గ మధ్యలో శ్రీనివాస్‌గౌడ్ పొలం దగ్గర సోమవారం రాత్రి కురిసిన వర్షానికి కరెంటు వైర్లు తెగి క్రింద పడడంతో అక్కడే ఉన్న గేతలు మృత్యువాత చెందాయి. విషయం మహబూబ్‌నగర్ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య ఘటన స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి రైతుకు పరిహారం ఇవ్వాలని ఎస్ఈకి ఫోన్ ద్వారా తెలిపారు. ఆయన వెంట మాజీ గ్రామ ఉపసర్పంచ్ తిరుపతయ్య, యాదయ్య ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల పనితీరును పరిశీలించిన కేంద్ర బృందం

పాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న కేంద్ర ఏఎస్ఓల బృందం

తెల్కపల్లి,మే 21 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల పనితీరును మంగళవారం కేంద్రం నుంచి వచ్చిన స్టడీ టూర్ బృందంలోని ఆరుగురు కేంద్ర ప్రభుత్వ ఏఎస్ఓల బృందం కార్యాలయాల పనితీరును పరిశీలించినట్లు ఎంపిడిఓ తెలిపారు. విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, వ్యవసాయశాఖ, పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ శాఖ, మహాత్మాగాంధి గ్రామీణ ఉపాధి హామీ పథకం, పోలీస్ శాఖ, ఆబ్కారి శాఖ, వెనకబడిన తరగతుల గురుకుల పాఠశాల, బిసి సాంఘిక సంక్షేమ హాస్టల్, కస్తూర్భా గాంధీ పాఠశాల, లైబ్రరీ అధికారులను వారి వారి కార్యాలయాల ముందు ముఖాముచ కలిసి శాఖాపరమైన పథకాల అమలు, పనితీరు నిధులు, ఆదాయ, వ్యయాలు, సంక్షేమ పథకాల అమలు, లోటుపాట్ల గురించి తెలుసుకున్నారు. వారి వెంట తెల్కపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి కెవి భాస్కర్, నజీర్, ఖాసీమ్, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.